

జ్యోతిష్య సామ్రాట్ శ్రీ పిచ్చుక గిరిరాజు సిద్ధాంతి M.A., (Eng. Lit), M.A. (జ్యోతిష్యం) గారిచే
గణించబడిన ఓం శ్రీ పరాశర జ్యోతిష్య వాస్తు నిలయం, పెద్దాపురం వారి
శ్రీ వికృతినామ సంవత్సరం 2010-2011
ఆధ్యాత్మిక గంటల పంచాంగాన్ని మీకు సమర్పిస్తున్నవారు



http://www.oursubhakaryam.com



పూ.భా 4వ పా॥
ఉ.భా 1,2,3,4 పా॥
రేవతి 1,2,3,4 పా॥

# మీనరాశి

ఆదాయం : 11
వ్యయం : 09
రాజ్యపూజ్యం : 02
అవమానం : 04

(మీ పేరులోని మొదటి అక్షరం "ది,దు,శ్యం, ఝ,దా,దే,దో,చా,చి" అను అక్షరములలో ఒకటి అయినచో మీది మీనరాశి

visit our website : www.oursubhakaryam.com

ఈ సంవత్సరం ఈ రాశివారి జీవన శైలిలో చాలా మార్పులు సంభవించును. ఉద్యోగ వ్యాపారాలలో ప్రారంభ రెండు మాసములు సమస్యలు, చికాకులు ఏర్పడును. ఆ తదుపరి మే నెల తదుపరి గృహ వాతావరణములో మార్పులు ఏర్పడుపున. దీనివలన నూతన వ్యవహారాలు మంచి ఆదరణ పొందును. ధనాదాయం వృద్ధి. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు లాభం చేకూరును. సంతాన లేమి దంపతుల సంతాన ప్రయత్నాలు విజయం పొందును. వ్యాపారాదులలో ప్రోత్సాహం లభించును. నూతన గృహ నిర్మాణ కోరిక నెరవేరును. విద్యార్థులకు ఆశించిన విద్య లభించును.

**మార్చి 2010** : ఈ మాసం ప్రారంభంలో సమస్యలు ఏర్పడును. ఈ మాసంలో దూర ప్రాంత జీవనం కోరిక నెరవేరును. ఉద్యోగ, వ్యాపారాదులలో సామాన్య పరిస్థితి ఏర్పడును. ధనాదాయం సామాన్యం. ఈ మాసంలో పెద్ద వయసువార్కి మరియు చిన్న పిల్లలకు కొద్దిగా ఆరోగ్య సమస్యలు ఏర్పడును. ఛాతి సంబంధమైన మరియు రక్త సంబంధమైన దోషములు ఏర్పడు సూచన. వైవాహిక జీవనంలో కొద్దిగా అశాంతి, నమ్మక ద్రోహం ఏర్పడును.

**ఏప్రియల్ 2010** : ఈ మాసంలో కూడా కొద్దిగా సమస్యలు కొనసాగును. మాట గౌరవం ఏర్పడును. ధనాదాయంలో మంచి మార్పు. ఉద్యోగ, వ్యాపారాదులలో మార్పులు సంభవించును. దూర ప్రాంత జీవనం ఆశించువారి కోరిక నెరవేరును.

**మే 2010** : ఈ మాసంలో మంచి మార్పులు లాభదాయకంగా ఏర్పడును. సోదరవర్గం వారి సహాయ సహకారాలు ఏర్పడును. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం పొందును. ఈ మాసంలో ధనవృద్ధి, ధనాదాయంలో మంచి మార్పులు ఏర్పడును. ధన సమస్యలు తొలగును.

**జూన్ 2010** : ఈ మాసంలో ఆరోగ్య సమస్యలు తొలగును. వ్యక్తిగత జీవనంలో మంచి మార్పులు. జీవనశైలిలో మంచి మార్పులు. వ్యపారాదులలో లాభదాయక పరిస్థితి. ఓ చిన్న వాహన ప్రమాద సూచన. సోదరుల పరిస్థితి బాగుండును. ధనాదాయంలో మంచి మార్పులు. దన సమస్యలు తొలగును.

**జూలై 2010** : ఈ మాసంలో సంతానం లేమి దంపతుల సంతాన కోరిక విజయం పొందును. విద్యార్థులకు మంచి విద్యా విజయాలు. ధనాదాయంలో మంచి మార్పులు. వైవాహిక జీవన సమస్యలు తొలగును. వ్యక్తిగత జీవనంలో మంచి మార్పులు, ఆశించిన పనులునెరవేరును.

**ఆగస్టు 2010** : ఈ మాసంలో ఉద్యోగ, వ్యాపారాదులలో కొద్దిగా ఆందోళన, సమస్యలు ఏర్పడును. వైవాహికజీవనంలో అశాంతి. జీవిత భాగస్వామికి కొద్దిగా అనారోగ్య సమస్యలు. సంతానం వలన సమస్యలు. ధనవ్యయం వ్యక్తిగత సుఖ, సంతోషములు ప్రాప్తించును. దనాదాయం తగ్గును. ధన సమస్యలు, ఋణములు ఏర్పడు సూచన.

**సెప్టెంబర్ 2010** : వైవాహిక జీవనంలో ఏర్పడిన సమస్యలు కొనసాగును. నూతనంగా ప్రారంభించబడిన పనులు సక్రమంగా కొనసాగి, లాబములను కలిగించును. సోదరాభిమానం ఏర్పడును. బంధు కలయిక ఏర్పడును. జీవనశైలి. జీవన విధానంలో మంచి మార్పులు ఏర్పడును. ధనాదాయం బాగుండును.

**అక్టోబర్ 2010** : ఈ మాసంలో వ్యక్తిగత జీవనంలో అశాంతి, సమస్యలు, అపవాదులు, కోర్టు గొడవలు. ధనాదాయం సామాన్యం. ఉద్యోగ, వ్యాపారాదులలో సామాన్యం. నూనతంగా ప్రారంభించబడిన పనులు అస్తవ్యస్తం. వ్యక్తిగత జీవనంలో పెద్ద మార్పులు. మొత్తం మీద ఈ మాసంలో సమస్యల పోరాటం ఏర్పడును.

**నవంబర్ 2010** : ఈ మాసంలో ఆకస్మిక వివాదం, ధన వ్యయం, పిత్రు సంబంధంగా సమస్యలు, ఉద్యోగంలో ఉన్నతాధికారులతో సమస్యలు. గౌరవ హాని జరుగు సూచన. ధనాదాయం సామాన్యం.

**డిసెంబర్ 2010** : ఈ మాసంలో సమస్యలు పరిష్కారమగును. ధనాదాయంలో మంచి వృద్ధి. వ్యాపార, వ్యవహారాదులు మంచి మార్గంలో ప్రవేశించును. ధన సమస్యలు తొలగును. వ్యక్తిగత జీవనంలో సమస్యలు తొలగును. దూర ప్రాంత జీవనం ఆశించినవారి కోరిక నెరవేరును. సంతానం వలన సంతోషం. సంతాన లేమి దంపతుల ప్రయత్నాలు విజయం పొందును.

**జనవరి 2011** : ఈ నూతన సంవత్సరంలో అతి చక్కటి లాభాలు, సంతోష వాతావరణం ప్రాప్తి. నిరుద్యోగుల ఉద్యోగ ప్రయత్నాలు విజయం. ధనాదాయం బాగుండును. నూతన గృహనిర్మాణం కోరిక కార్యరూపం దాల్చును. పుణ్యక్షేత్ర సందర్శన. గత కాంలో ఏర్పడని ధన ఋణాలు తొలగును. వ్యపారాదులలో మంచి మార్పులు. వ్యక్తిగత జీవనంలో మంచి లాభదాయక మార్పులు. దూర ప్రాంత సందర్శన, దూర ప్రాంత జీవనం ఆశించువారి కోరిక నెరవేరును. నూతన వస్తువులు ఆగమం.

**ఫిబ్రవరి 2011** : అనారోగ్య సమస్యలు తొలగును. అతి చక్కటి ధనాదాయం, ధనాదాయంలో మంచి వృద్ధి. సౌఖ్యవంతమైన జీవనం. ప్రతీ వ్యవహారం లాభం చేకూర్చును. జీవనశైలిలో సంతోషకరమైన మార్పులు. సంతానం వలన సంతోషం, లాభం. నూతన వాహనం ఆశించువారి కోరికలు నెరవేరును.

**మార్చి 2011** : ఈ మాసంలో అదాయంలో వృద్ధి. సంతోషకరమైన ఆదాయం. దూరప్రాంత ప్రయాణాలు, దూర ప్రాంత ఆదాయం ఆశించువారి కోరిక నెరవేరను. ప్రయాణాలు, వ్యక్తిగత జీవనశైలిలో మంచి మార్పులు. నూతనాలోచనలు కార్యరూపం దాల్చును. స్థానచలన అవకాశం కలదు. ఉన్నతాధికారుల మన్ననలు, విద్యార్థుల ఆశలు విజయం పొందును.

సమస్త జ్యోతిష్య అవసరాలకు, ఆధ్యాత్మిక విషయాలకు, శుభముహూర్తాలకు సందర్శించండి

http://www.oursubhakaryam.com